మధుమూర్తి :

నేను పెళ్ళిచూపుల కెళ్తున్నానన్న వార్త కాలేజీకి ఎలా పాకిందో తెలియదు. కాలేజీ అంతా ఆశ్చర్యంతో కనుబొమ్మల్ని పైకెత్తింది. నేను ఆజన్మ బ్రహ్మచారిగా వుండిపోతానని అందరి నమ్మకం. అందుకు వాళ్ళకు రకరకాల కారణాలు వుండవచ్చు.

# స్టేట్‌వేల్యూయేషన్

## కప్పగంతుల మల్లికార్జునరావు

ఇన్నేళ్ళుగా నేను పెళ్ళిచూపులకు అంగీకరించనిమాట వాస్తవమే. కాని పెళ్ళి చేసుకోవాలన్న కోరిక లేకకాదు. పెళ్ళిచూపుల తతంగాన్ని ఓ వ్రతయాగంకింద మార్చటం ఇష్టంలేక.

నిజానికి నాకూ పెళ్ళిచేసుకోవాలని వుంది. కాని నా అభిరుచులకు అనువైన అమ్మాయిని ఎన్నుకోవటం?

చిన్నతనంనుంచి నాకు పుస్తకాల పురుగన్న పేరువుంది. ఆడపిల్లలవైపు కన్నెత్తి చూడని మోటక బ్రహ్మచారిని నన్నంతా గుర్తుపెట్టుకొనేవారు.

చదువైపోయాక వుద్యోగంలో చేరేను. లెక్చరర్. విద్యార్థి విద్యార్థినులకు అదుపు తప్పకుండా నిరంతరంగా చదువుకోవాలని బోధించటం నా ఉద్యోగం. అందువల్ల ఆడవాళ్ళ వెంటపడి చూసుకోవాల్సిన అవసరం కలగలేదు.

అయినా నాకు నచ్చిన విధంగా నేను నా భాగస్వామికోసం అన్వేషించలేకపోయేను.

పెళ్ళిచూపుల్లో అనవసరపు మర్యాదలు తప్పవని ముందేచెప్పేను. అయినా ఆ యింటి ప్రకారమే అన్నీ జరిగేయి.

'అమ్మాయ్ వనజా యిలా రావమ్మా సారి'

పైలట్ పాస్లా అమ్మా నాన్నా ముందు ఇలా చూపొచ్చారు. అప్పటినుంచి యీ పెళ్ళి కుదిరిపోతుందన్న ధీమాగా వున్నారు. అంత అందంగావున్న ఆ పిల్లకు నేను నచ్చుతానా అన్న నా ప్రశ్నను వాళ్ళు ఖాతరు చేయలేదు.

ఆ అమ్మాయి యింకా పెళ్ళిచూపుల రంగస్థలంపైకి రాలేదు. నాకా వాతావరణం కృత్రిమంగా వుంది. మనసులో అసహనం పెరిగిపోతోంది. అమ్మా నాన్నల ఆనందానికి అడ్డం లేకుండావుంది. కొడుకును గురించిన గొప్పలు చెప్పుకొంటున్నారు.

'నమస్కారమండీ.'

లోపల్నించి వచ్చి ఎదురు కుర్చీలో కూర్చోబోతున్న వనజను చూచాను. అదేసమయంలో ఆమె నావైపు చూచింది.

వనజ! యీమే! యీమేనా?

ఆశ్చర్యం-ఆనందం-విచారం — యింకా ఎన్నెన్నో భావాల సమ్మేళనం!

'ఏరా?' నా మొహంలో మారుతున్న భావాల్ని కనిపెట్టి అన్నాడు నాన్న.

కాని నాన్న మాటకు జవాబుచెప్పే స్థితిలో లేను నేను. దాదాపు సంవత్సరం క్రితం యూనివర్సిటీలో చూచిన దృశ్యాలే నా కళ్ళముందు తిరుగుతున్నాయి!

* * *

విద్యార్థుల సమాధాన పత్రాలతో కుస్తీ పట్లు పట్టి అలసిపోయి కాన్వొకేషన్ హాలు నుంచి బయటకొచ్చాము.

'యివాళ కేంటీన్‌కు వద్దు. ఏదన్నా మెస్‌కెళ్దాం' అన్నాడు సుబ్బారావు.

కేంటిన్‌లో భోజనం బాగుండదని కాదు, కాని మొదటిరోజు సినిమా టిక్కెట్ల కోసం, తిరుకొండల వాడి ధర్మసంకోసం, కంట్రోల్ వస్తువుల కోసం, క్యూలో నిల్చొని కుమ్ములాడు కొన్నట్టు అక్కడ భోజనం కోసం పోట్లు పడాలి.

'నాగార్జున కెళ్దాం. త్వరగా నాలుగు మెతుకులు కొరికి పేపర్ల మీద పడొచ్చు.'

నల్లురం కల్సి నడుస్తున్నాం. మెస్‌లో సీట్లు చిక్కుతాయో లేదో అన్న ఆదుర్దా వొద్ది అప్పటికే కొందరు పరుగులెడుతున్నారు.

ఆర్ట్సు కాలేజీ బిల్డింగ్ వెనుక వైపు దట్టంగ పచ్చటి ముంత మామిడి చెట్లు. ఆ చెట్ల మధ్య ఓ చిన్న బండరాతి మీద వనసుందరిలా ఓ అమ్మాయి కూర్చొని వుంది. ఆమె కాళ్ళదగ్గర అల్లంత దూరంలో నలుగురు యువకులు నేలకు జారిగిలబడి కూర్చున్నారు. ఆమె ఏదో చెప్తుంది. వాళ్ళు నవ్వుగా చప్పట్లు కొడుతున్నారు.

ఒక్క నిముషం ఆమెను చూస్తూ నిల్చుండిపోయాను. ఆమెది వర్ణనల కతీతమైన సౌందర్యం. అయినా నన్నాకర్షించింది ఆమె బాహ్య సౌందర్యమే కాదు. ఆమె కూర్చున్న విధానంలో అంతులేని ఠీవి వుంది. ఆమెనలా చూస్తూంటే నాకు అలనాటి మహారాణి సుల్తానా రజియా, యీ నాటి యిందిరాగాంధీ గుర్తు కొచ్చారెందుకో.

కాని అంతలోనే అది పవిత్రమైన కాలేజీ అని, పదిమంది పిల్లలు, పెద్దలు మసలే చోటు అని గుర్తుకొచ్చింది. విచ్చల విడిగా తిరిగే స్త్రీలంటే నాకు గౌరవంలేదు. ఆమె మానసిక వికృతత్వాన్ని వూహించుకోలేకపోయాను.

'ఏంటైనా మనం లెక్చరర్లం మూర్తీ - ప్రొఫెషనల్ డిగ్నిటీ మెయింటైన్ చెయ్యాలి. పది మంది. ఏదన్నా చూస్తే బాగుండదు.' సుబ్బారావుతో ఆ మాటలు చెప్పించుకోవాల్సి వచ్చినందుకు చింతించి లాభం ఏమిటి ?

భోజనం ముగించుకొని వచ్చేటప్పుడు అనుకోకుండానే నా దృష్టి ఆమె వైపు వెళ్ళింది. అదే సమయంలో ఆమె నా వైపు చూసింది. ఆ చూపులో- ఓహో...ఆమె కళ్ళు అకస్మాత్తుగా వెలిగిపోసాగేయి. క్షణం తర్వాత తల వంచుకుంది.

తలవంచుకుని ఏమన్నదో ఏమో నలుగురు కుర్రాళ్ళూ నావైపు చూచి ఫక్కున నవ్వేరు.

మొదటి చూపులో ఆమె పట్ల ఏర్పరచుకొన్న సద్భావం ఏమైనా వుంటే అది కాస్తా ఆ క్షణంలో హరించుకుపోయి వుండాలి.

కాని చిత్రం! ఆమె నన్ను యింకా యింకా ఆకర్షిస్తూనే వుందనుకోటానికి ఎన్నో గంటలు పట్టలేదు.

యీ పేపర్లు దిద్దటమనే మహా యజ్ఞాని బుత్వికులుగా వచ్చిన సాహితీ మిత్రులు కొందరు, ఆ సాయంకాలం ఆ వూళ్ళోని వో సాహితీ బంధువు యింటికి వెళ్దామనుకొన్నాం.

కాని నేను దిద్దాల్సిన పేపర్ల కోటా ఎంతకీ పూర్తికావటంలేదు. రాసిందే రాసి రాసి పేజీలు నింపేసి చరిత్ర పునరావృతమంటే ఏమిటో అక్షరాలా నిరూపిస్తున్నారు విద్యార్థులు.

'స్పాట్ వేల్యుయేషన్ టెక్నిక్ యింకా అలవాటు పడకపోతే ఎలాగండీ గురువుగారూ? లాగేయండి' అంటూ తొందర పెట్టేడు మోహన్‌రావు అతను విప్లవకవి.

మోహన్‌రావు టెక్నిక్ నాకు తెల్సు. అతను అక్షరాలు చదవడు. కాగితాల బరువు చూచి విషయాన్ని తూస్తాడు. ఎర్ర 'టిక్కులు' కొట్టి, మార్కులు వడేస్తాడు. 'బెనిఫిట్ ఆఫ్ డౌట్ విద్యార్థులకిస్తాను గనుక పాసుమార్కులకు ఢోకాలేదు. ఫస్టు క్లాసు పేపరు పొరపాటున వుంటే, అది అల్లంత దూరంలో వుండగానే వాసన చూచి పట్టేస్తాను.'

యీ టెక్నిక్ ఫస్ట్‌క్లాస్ విద్యార్థుల్ని బలిగొనే అవకాశంవుంది. ఫెయిల్ కావల్సిన వాళ్ళని ముప్పై అయిదు మార్కుల్లోకి తోస్తుంది. అందుకే యీ టెక్నిక్‌కు నేను చాలా దూరం.

చిన్నగా పని పూర్తయిందనిపించాను. బద్ధకంగా వొళ్ళు విరుచుకొంటూ ఎదురుగ్గా వెర్రి ఆనందంతో గంతులేస్తున్న సముద్రం వైపు చూచాను.

సాహితీ మిత్రులతోపాటు ఆకాశంలో మబ్బులుకూడా పోగయ్యాయి.

విద్యార్థులు రాసిన మూస సమాధానాలతో విసిగిపోయి అలసటవచ్చినప్పుడు యీ మూడు రోజులుగా సేదదీర్చి వూరటనిస్తున్నది ఆ సముద్రమే. కాన్వొకేషన్ హాల్లో నేను కూర్చున్న కుర్చీలోనుంచి తలెత్తి చూస్తే చాలు. ఎగిరెగిరిపడే అందమైన కెరటాలు — తెల్లటి నురుగు — ఆ పైన మోడరన్ పెయింటింగ్‌లా మబ్బు తునకల సముదా



హాలు ... ఎప్పుడూ అలాగే చూస్తూ గార్చుండిపోవాలన్న అనుభూతి !

కాని యిప్పటి ఆ సముద్రపు అందాన్ని గాటల్లోకి మలచటం అసాధ్యం. ఎన్నో ఏళ్ల డబాటు తర్వాత ఏకమవుతున్న భార్యా ర్తల్లా, ఆకాశంలో మబ్బులు, సముద్రపు లలు ఏకం కావటానికి తపిస్తున్నాయి. ఎగి గిరి పడుతున్నాయి.

ఉన్నట్లుండి వర్షం ప్రారంభమయింది. ంతింతేసి చినుకులు. 'వెచ్చగా టీ ట్టిద్దాం పదండి' వరండాలో టీ కొట్టు రేమంతా.

వర్షం అప్పటికే ఉధృతమయింది. కాన్వో షన్ హాలు కట్టి అయిదేళ్లు కాలేదు. వర్షా ః హాల్లోపల చిన్న చిన్న సరస్సులేర్పడ్డాయి. స్టర్లు సరస్సులకు స్థలంయిచ్చి వొడ్డులకి

## స్పాట్ వేల్యుయేషన్

తప్పుకొని చేపలుపట్టే వాళ్లలా కాగితాల కట్టలో కూర్చొనివున్నారు.

అందమైన ప్రకృతిని చూచినప్పుడు కవిత్వం గుర్తుకురాలేదు మోహనరావుకి. వేడి వేడి టీ మీదికి మనసు మళ్లింది. కాని అంత పెద్దహాలు యింతోటి వర్షానికే కురవటంతో, అతని రక్తం మరిగే టీలాగే మారిందేమో కవిత్వం మొదలుపెట్టేడు.

"రూపాయలు – రూపాయలు
కోట్లు కోట్లు రూపాయలు
పేదల కన్నీళ్లు కరిగించి
అందంగా అచ్చేసిన రూపాయలు
కంట్రాక్టర్ల చేతుల్లో పడి
చిల్లులు పడ్డాయ్ –
మానభంగాన్ని పొందిన మగువలా
కన్నీళ్లు కారుస్తూ
కవోష్ణ రుధిరాన్ని చిమ్మేస్తున్నాయ్
విప్లవం విప్లవం అంటూ వెన్ను తట్టి
పిలుస్తున్నాయ్"

మోహన్‌రావు కవిత్వంలో భావం నాకు నచ్చవచ్చు. కాని అది కవిత్వం అనుకోవాలంటే మనసు అంగీకరించదు. అందుకే మౌనంగా నవ్వుకొన్నా.

'హియర్ హియర్'

నలుగురు యువకులు అతని దగ్గరి కొచ్చారు. వాళ్ల వెనుక ఆమె నెమ్మదిగా వచ్చింది.

యువకులు మోహన్‌రావుని పొగడ్తల జల్లులో తడిపేస్తున్నారు. నేను ఆమెను చూపులో ముంచేస్తున్నాను. ఎంతచూడకూడ


కుటుంబము అంతటికి 2 ఫోస్‌ఫోమిన్ టానిక్కు వలన ఆరోగ్యము కలుగును




ఫోస్‌ఫోమిన్ ఐరన్
స్త్రీల కోసం ఐరన్ టానిక్

శరీరములో ఆరోగ్యమైన ఎర్రని రక్తం కోసం అదనంగా ఐరన్ సమకూర్చి, శరీరంలో ఐరన్ పాలు సరిగ్గా ఉండేందుకు తోడ్పడుతుంది. దీనిలో బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్స్ కూడా ఉన్నాయి. అవి మీలో ఆరోగ్యాన్ని పెంపొందించడమేగాక మీకు చురుకుదనాన్ని యిస్తాయి. అలసటను దూరం చేస్తాయి. స్త్రీల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రథమ టానిక్—ఫోస్‌ఫోమిన్ ఐరన్.



ఫోస్‌ఫోమిన్ విటమిన్
కుటుంబము అంతటికి విటమిన్ టానిక్

పండ్ల రుచిగల టానిక్. ఆహారాన్ని పూరించేందుకు మేలైనది. దీనిలో ముఖ్యమైన బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి. అవి మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని సమకూరుస్తాయి. కుటుంబంలోని వారందరూ మెచ్చే టానిక్— ఫోస్‌ఫోమిన్ విటమిన్

ఫోస్‌ఫోమిన్ టానిక్కులు: ఆకలిని, శక్తినీ అధికం చేస్తూ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి

® SQUIBB® SARABHAI CHEMICALS LTD; ®ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు దృష్ట్యా.టీని రైసెన్సుడు ఉపయోగదారులు ఎస్‌సిఎల్.
Shilpi SC-4A/75 tel

దనుకున్నా చూడకుండా వుండలేకపోయాను. నావైపు అదో రకంగా క్షణంమాత్రమే చూచి తలవంచుకొంది. ఆ క్షణం నా గుండెల్లో ప్రింట్ అయింది.

మరి మూడు రోజుల తర్వాత ఆమెను మళ్లీ సముద్రపొడ్డున చూచాను.

ఆరోజు సాహితీ మిత్రులమంతా కలిసి బీచికి వెళ్లాం. కాసేపు కాగితం కొరతను గురించి, తరిగిపోతున్న పత్రికల సైజు గురించి, మీరు రచనలు చేయొద్దు బాబూ అన్న సంపాదకుల విజ్ఞప్తులను గూర్చి ముందుముందు రానున్న పేరాగ్రాఫ్ కథల ధోరణులను గురించీ మాట్లాడి మాట్లాడీ మళ్లీ స్పాట్ వేల్యుయేషన్, పేపర్లు దిద్దే లెక్కలమీద పడ్డాం.

అప్పటికింకా బాగా చీకటి పడలేదు. సామాన్యుడి ఆశలా సూర్యుడింకా పశ్చిమాన తళుకు తళుకు మంటున్నాడు. పెరిగిపోతున్న ధరలకు మరిగిపోతున్న సామాన్యుడి మనసులా ఆకాశం ఎర్రరంగు పూసుకొంది.

అల్లంత దూరంలో చప్పట్లు ఈలలు...

దాదాపు పదిమంది స్టూడెంట్లు— మధ్యలో ఇద్దరు యువతులు. గ్రూపుగా కూర్చొని పాడుతున్నారు. యిద్దరమ్మాయిల్లో ఒకతె ఆ అమ్మాయే. అందరిమధ్య కూర్చొని వుంది. అదే ఠీవి. అదే దర్జా! అదే సొగసు— ఇసుకలో వయ్యారంగా జారిగిలబడి కూర్చొని జరుగుతున్న గోలతో సంబంధం లేనిదానిలా యిసుకలో గీతల్ని గీస్తోంది.

అయినా నా మనసెందుకో కలుక్కుమంది. పదిమంది మగాళ్లతో వో స్త్రీ బీచిలో షికారు చేయడం-పాటలు పాడటం— కేరింతలు కొట్టడం— నేను సహించలేని విషయాలు.

ఎవర్తో చెప్పాపెట్టకుండా అకస్మాత్తుగా లేచి వెళ్లిపోయాను.

రాత్రి బసలో వో మిత్రుడీ విషయాన్ని ప్రస్తావించి నేను మరీ 'సెన్సిటివ్' అన్నాక నిజమే అనిపించింది.

అవును. నే నెందుకింత సెన్సిటివ్ అయ్యాను? ఎవరో ఆడపిల్ల ఎందరు మగాళ్లతో తిరిగితే నాకేమిటి బాధ? ఎందుకు భరించలేకపోతున్నాను? యువతీ యువకులు కల్సి తిరగటమన్నది కొత్తేంకాదే? అన్ని కాలేజీలలో జరుగుతున్నదేనే? సర్వే సర్వత్రా చూస్తున్నదేనే...

ఆలోచించాను ఆలోచించాను. అపుడు నాకు అనుమానం వేసింది.

'నేనా అమ్మాయిని ప్రేమించటం లేదు కదా ?'

* * *

వనజ :

నా పెళ్లి మానాన్నకో పెద్ద ప్రాబ్లమ్. ఆ ప్రాబ్లమ్‌ను సాల్వుచేసే శక్తి ఆయన కిప్పుడు లేదు. అయినా వూరుకోడు. పెళ్లి పెళ్లి అని వూరికే తాపత్రయపడిపోతాడు.

ఆడపిల్ల పెళ్లికి అందం, చదువు, గుణం క్వాలిఫికేషన్స్ అయినట్లయితే మా నాన్నకు నా పెళ్లి ప్రాబ్లం అయేదికాదు. అందం అంతంతమాత్రమే అయినా—చదువు లసలే లేకపోయినా ఇద్దరక్కయ్యలకి నాన్న సునాయాసంగా పెళ్లిళ్లు చేసిపారేశాడు. అల్లుళ్లని కొనేశాడు.

నాదగ్గరికొచ్చేసరికి ఆయన అదృష్టం వెనక్కి తిరిగింది. ఆరోగ్యము ఆయన్ను కాటేసింది.

అయినా నాన్న అపజయాన్ని అంగీకరించ లేదు. స్కాలర్‌షిప్పు అవకాశంవచ్చి చేస్తున్న ఉద్యోగం మానేసి యమ్మే చదవటానికి నేను వాల్తేరు వెళ్లినా, ఆయన మాత్రం వొంటరిగా నా పెళ్లికోసం పోరాటం సాగిస్తూనే వున్నాడు.

---

## కిరణ తోరణాలు

నేను కత్తిలా దూసుకొస్తాను
కాంతిని పండిస్తాను.
బిందువులా కురుస్తాను
సింధువునై వెలుగు పూవులనువిరుస్తాను.
నేను
తమస్సులో నుండి ఉషస్సులా
తపస్సులో నుండి కాంతి ధనుస్సులా పుట్టి
చినుకుగా సాగి సాగి
కణికనై
నాలోనుండి కోటి విద్యుద్వలయాలనూ,
సాంద్ర ద్యుతినిలయాలనూ
సృష్టిస్తాను,
పుట్టిస్తాను
"ఇంతకూ నువ్వెవరు —"
నేను నిప్పును — చీకటికి కనువిప్పును
నేను కిరణాన్ని 'బ్రతుకు' వాకిట తోరణాన్ని.

— రామా చంద్రమౌళి

---

నాకు పెళ్లి చేసుకోవాలన్న కోరిక లేదనటం ఆత్మవంచనే అవుతుంది. కాని పెళ్లికొడుకుని కొనుక్కునే తాహతు మాకు లేదు. కాగా నన్ను పెళ్లి చేసుకొనే వ్యక్తి నేను పెట్టే కొన్ని కండిషన్స్‌కి అంగీకరించాలి.

వాల్తేరు వెళ్లినదగ్గరనుంచి విద్యార్జనతో పాటు అలాంటి వ్యక్తికోసం అన్వేషణ చేసుకోసాగేను.

అప్పుడే అతన్ని చూచాను. అతన్ని చూచిన ఆ క్షణంలో నా అందం జయించింది. అతని కళ్లల్లో నా అందంపట్ల ఆరాధన స్పష్టంగా కన్పించింది. కాని ఆ వెంటనే ఆయనలో మారిన భావాలు ?

ఆ భావాలకు అర్థాన్ని నేను వూహించగలను. ఆ భావాలని అధిగమించి ఆయన్ని నా దగ్గరికి లాక్కునే శక్తి నా అందానికి వుందనే నా నమ్మకం.

కాని నా నమ్మకం వమ్ము అయింది. అంతగా నా అందాన్ని కళ్లతో ఆరాధించిన వ్యక్తి కనీసం వొక్కమాటన్నా మాట్లాడకుండా పని ముగించుకొని వాల్తేరు నుంచి వెళ్లిపోయాడు. ఆయనపట్ల గౌరవంతో ప్రేమతో నా మనసు నిండింది.

వచ్చే సంవత్సరం మళ్లీ రాడా! వస్తాడు— నా కోసం తప్పక వస్తాడన్న ఆశ!

ఆ ఆశతో రోజులు లెక్కపెడుతుండగానే పెళ్లి చూపులకి రమ్మని కబురు! చిత్రమే!

పెళ్లి చూపులు నా కంగీకారంకాదు. మరొకరితో పెళ్లి నే నిప్పుడు వూహించలేను. అయినా నాన్న ఎంత కష్టపడ్తే యీ పెళ్లి చూపుల ఘట్టం వచ్చిందో నేనూహించగలను. ఎలాగూ యీ పెళ్లి జరిగేదికాదులే అన్న ధీమాతో నాన్న మనసు గాయపర్చటం యిష్టంలేక అంగీకరించాను.

వాల్తేరులో చూచిన అతన్నేతల్చుకుంటూ, పెళ్లి చూపులకొచ్చిన వాళ్లముందు కెళ్ళేను.

కాని చిత్రం! పెళ్లికొడుకెవరో కాదు. అతనే... నా మనసులో ముద్ర వేసుకు కూర్చున్న అతనే!

నేను మనసులో వెతుక్కొంటున్న ఆ బంగారు తీగె చేతికి తగిలింది. అప్పటి నా మనోభావాల్ని వర్ణించటానికి మాటలేవీ?

* * *

మధుమూర్తి :

మొదటి చూపుల్లోనే ప్రేమించేసుకోటం, త్యాగాలు చేసుకొటం, యిలాంటివన్నీ సినిమా

సంఘటన అనుకొంటుండేవాడిని. కాని నేను ఆ అమ్మాయిని ప్రేమించానన్నది తిరుగులేని సత్యం అన్న నమ్మకం నాకు త్వరలోనే కలిగింది. ఆ అమ్మాయి ప్రవర్తనను అసహ్యించుకొని ఎంతగా మర్చిపోదామనుకొన్నా ఆ అమ్మాయి అనుక్షణం గుర్తుకొస్తూనే వుంది!

ఆ అమ్మాయినే చూడటానికి పెళ్లి చూపులకి రావటం మరీ చిత్రం!

'అమ్మాయి ఫైనల్ యియర్ పరీక్షలు దగ్గరికొచ్చాయి. ఆ యమ్మే కాస్త అయిపోతే యిద్దరూ వొకే కాలేజీలో పనిచేస్తూ...'


కలిసి కాలేజీలో పనిచెయ్యటం బాగానే వుండొచ్చు. కాని ఆ అమ్మాయితో కలిసి కలకాలం కాపురం చేయటం సాధ్యమా?

కాలేజీల్లో అమ్మాయిలు సినిమాలు చూచి 'చీప్' నవలలు చదివి, నాగరికత వ్యామోహంలో పడి మగపిల్లలవెంట తిరిగి ఎలా చెడిపోతున్నారో నాకుతెల్సు ఆ వయసు—ఆ వ్యామోహం—ఆ లోకం—వో మత్తుమందు లాంటిది. ఆ నిషా తలకెక్కితే సంసారాలు కన్నీళ్ల కుండలవుతాయి. జీవితాలు పగిలిన గాజుపాత్ర లవుతాయి.

నేను కోరుకొనే భార్య అంత అందమైనది కాకపోయినా ఫర్వాలేదు. కాని అంతః సంస్కారణ, సౌందర్యం కలిగి వుండాలి.

'ఏరా? మాట్లాడవ్? పిల్ల నచ్చిందా?'

నాన్న ప్రశ్నకు సమాధానం నాదగ్గర లేదు. మాటమాత్రం చెప్పకుండా చివాలునలేచి




# స్పాట్ వేల్యుయేషన్

బయటి కొచ్చేశాను!

* * *

వనజ :

అతన్నిచూచిన ఆనందం క్షణకాలమన్నా మిగల్లేదు. నన్నుచూచిన క్షణంనుంచి ఆయన మనసులో చెలరేగిన ఆలోచనల తుఫానును గమనిస్తూనేవున్నాను

అకస్మాత్తుగా వచ్చిన ఆ తుఫాను తాకిడికి తట్టుకోలేకనేమో ఆయన లేచిపోయాడు. నాన్న మంచంలో కూలిపోయాడు.

కాని నేను నిరాశపడలేదు. ఆయన నన్నింకా ప్రేమిస్తున్నాడు. కాగితం, కలం తీసుకొన్నాను.

శ్రీ ... గారికి ...

నమస్కారములు.

దీన్ని మీరు ప్రేమలేఖ అనుకొంటారో, అభ్యర్ధనా పత్రం అనుకొంటారో నాకు తెలియదు. ఎలా అనుకున్నా యిదే నా మొదటి అనుభవం.

గత సంవత్సరం మీరు స్పాట్ వాల్యుయేషన్ కొచ్చినప్పుడు మనం ఒకర్నొకరం చూచుకొన్న అక్షణాన్ని నా హృదయం తనలో కలిపేసుకొంది. ప్రేమంటే ఏమిటో తెల్సుకొన్న మధురక్షణం అది నాకు.

మీరూ ఆక్షణంలోనే నన్ను ప్రేమించారు. కాని ఆనాడు—ఆ తర్వాతకూడా నన్ను మీరు చూచిన పరిస్థితి – మీలో సంఘర్షణను రేపింది. అందుకే ఏ పరిస్థితుల్లో ఎందుకు నేనలా ప్రవర్తించవలసి వచ్చిందీ చెప్పుకోవాల్సిన అవసరం ఏర్పడింది. నిజానికి మీకు తప్ప ఎవరిముందు నిలబడి నేను సంజాయిషీ యివ్వను.

సార్ ...

ఆడపిల్లలంటే అబ్బాయిలకు చులకన. పేర్లు పెట్టడం, పోజులు కొట్టడం, వెనకబడి వెకిలివేషాలు వెయ్యటం హీరోయిజం అయింది. అందుకు అబ్బాయిలననీ లాభం లేదు. అలాంటి అవకాశాన్ని అబ్బాయిల కిచ్చిన అమ్మాయిలననాలి.

అందులోనూ ఆడపిల్ల అందమైనదైతే మరీ ఎగబడి చస్తారీ విద్యార్థులు. రైల్లో సీట్‌కోసం ఎగబడి కుమ్ములాడుకొన్నట్లు, ఆ పిల్ల పరిచయం కోసం పోటీలుపడి అల్లరి చేస్తారు. కవ్విస్తారు. స్కేండల్స్ సృష్టిస్తారు. ఏమాత్రం అవకాశం చిక్కినా ఆడపిల్ల మానాన్నే మింగేస్తారు. ఆమె యవ్వనాన్ని చెరుకురసాన్ని జుర్రినట్లు జుర్రేస్తారు.

ఎవరు రక్షిస్తారీ ఆడపిల్లల్ని? రాళ్లు రువ్వేవాళ్లేకాని రక్షించేవారెవరూ లేరు. ఆడపిల్ల తనని తానే రక్షించుకోవాలి.

నా అందం మిమ్మల్ని ఆకర్షించినట్లే అందర్ని ఆకర్షిస్తుంది. కాని అందరు నన్నాకర్షించలేరుగా మీలాగా? అయినా నన్ను నేను రక్షించుకోవాలంటే అందరికీ దూరంగా జరగటం మంచిదికాదు. దగ్గరికెళ్లటం తెలివైన పని అని నేను నమ్మేను — నమ్ముతున్నాను.

మీకు తెల్సో లేదో కాని సార్—యీనాటి విద్యార్థుల్లో చాలా మంది పిరికివాళ్లు. ఆడది తల వంచుకొని దూరంగా జరిగిపోయినంత సేపే వాళ్లు తమ పరాక్రమాలని ప్రదర్శించేది. ఆడది తల ఎత్తిచూస్తే తలలు దించేసుకొంటారు. పన్నెత్తి పలకరిస్తే పరవశంతో మాటలు రాని మూగవాళ్లవుతారు.

నా అందం నాకు గొప్ప శత్రువు. అందుకే నా చుట్టూ తిరిగే దీపం పురుగుల్లాంటి అభిమానుల్తో కోట కట్టుకున్నాను. వాళ్లు నానుంచి ఆశించేది—వాళ్లతో మాట్లాడటం—వాళ్ల తెలివితక్కువను, వెకిలి వేషాలను సహించటం మాత్రమే. అది వాళ్లకో గొప్ప. నా మాటే వాళ్లకో వరం. అందుకు నేను పొందే ప్రతిఫలం ఏమిటో తెల్సా సార్? నా మీద యీగ వాలనివ్వరు. నేనేంచెప్తే అది చేస్తారు.

స్త్రీ తన వందేళ్ల జీవితాన్ని సుఖంగా, అర్ధవంతంగా గడపాలంటే శీలం ముఖ్యమని నాకు తెల్సు. ఆ శీలాన్ని చెక్కు చెదరనివ్వను. నా బాహ్య ప్రవర్తనను చూచి అపార్ధం చేసుకొని అసహ్యించుకునే యీ సంఘంలోని సభ్యులెవరూ నా రక్షణ బాధ్యతను తీసుకోనప్పుడు నేనేం చెయ్యాలి?

యీ లాంటి పరిస్థితిలో మీరు మనసారా ప్రేమించిన నన్ను, నా ప్రవర్తనను 'స్పాట్ వేల్యుయేషన్' చేయటం ధర్మం కాదనుకొంటా. ఫస్ట్‌క్లాస్ రావాల్సిన విద్యార్థికి ముప్పై మార్కులేసి ఫెయిల్ చేయటం ఏం న్యాయం సార్? మళ్లీ త్వరలో స్పాట్ వేల్యుయేషన్ కొస్తారుగా? అందాకా మీ నిర్ణయాన్ని వాయిదా వేయగలిగితే ప్రేమకు కత్తిపోట్లు వుండవని, ప్రేమ పూల రధాన్నెక్కి పూరేగుతుందన్న నమ్మకం

నాకుంది. ఆలోచిస్తారన్న ఆశతో—వనజ".

భర్త కావాలనుకొంటున్న పురుషుడికి ఆడపిల్ల యిలా వుత్తరం రాయటం ప్రేమ లేఖ రాయటంకన్నా ఘోరంగా కన్పించవచ్చు లోకానికి. కాని యీ లోకాన్ని నేను 'కేర్' చెయ్యను,

ఉత్తరం రాసేక వొకటికి రెండుసార్లు చదువుకొన్నాను. ఆయన ఆ వుత్తరాన్ని అందుకొన్నాడన్న కబురు విన్నాక తృప్తిగా వూపిరి పీల్చేను!!

* * *

మధుమూర్తి :

సత్రయాగం మళ్లీ ప్రారంభమయింది. విద్యార్థులు కష్టపడో పడకో వ్రాసిన కట్టల కట్టల కాగితాలమీద వేల వేల టిక్కులు కుప్పలు కుప్పలుగా పడిపోతున్నాయి. మార్కుల జూదం మహా జోరుగా సాగుతోంది కాన్వొకేషన్ హాల్లో.

ఒక మిత్రుడు పుణ్యమా అని కొత్తగా కట్టిన 'రీసెర్చ్ స్కాలర్స్' హాస్టల్లో రూము సంపాదించా. బిఛాణా పర్చి వసతులు వెతుక్కొంటున్నా. రూము బాగానే వుంది. కాని ఫేనులేదు. మంచంలేదు. ఎలాగా అనుకుంటుండగా 'నమస్కారమండీ' అన్న నాలుగు గొంతులు విన్పించాయి.

'మిస్ వనజ పంపించారండీ. ఆమె ఫ్రెండ్సుమి' అంటూ నలుగురూ పరిచయం చేసుకొన్నారు. అందులో వొకతను స్టూడెంట్ యూనియన్ కార్యదర్శి. రెండో వాడు ప్రత్యర్థి వర్గ నాయకుడు. మూడో వాడు ప్రముఖ క్రీడాకారుడు, నాలుగోవాడు నటుడు. విప్లవ కవినని వర్ణించుకొన్నాడు.

నలుగురూ పోటీపడి వనజ తెలివితేటల్ని, ప్రజ్ఞాప్రాభవాల్ని పొగిడేరు. వెళ్తూ వెళ్తూ సాయంకాలానికి ఫేన్, మడతమంచం పంపుతామని చెప్పివెళ్లేరు. రకరకాల రీతుల్లో వెలిబుచ్చిన నా అభ్యంతరాలవల్ల లాభంలేక పోయింది.

వనజ మీద కోపం వచ్చింది. ఆమె అభ్యర్థనను మన్నించినందుకు యిది నాకు దండనా? లేక నన్ను లొంగ తీసుకోటానికి లంచమా?

మూడు రోజులతర్వాత కాని వనజ కన్పించ లేదు.

నాలుగోరోజు సాయంత్రం కాంటిన్ నుంచి వస్తుంటే 'లా' కాలేజీ లాన్స్‌లో విద్యార్థి విద్యార్థినుల మధ్య ఏదో చర్చిస్తూ కన్పించింది.

నన్ను చూచి నమస్కరిస్తూ దగ్గరికొచ్చింది. ఏం మాట్లాడాలో తోచలేదు.

'యీ నాలుగు రోజులుగా హాస్టల్లో గొడవ వొకటి వచ్చిపడిందండీ' అంటూ హాస్టల్లో జరిగిన వో సంఘటన చెప్పింది. ఆ సంఘటన అప్పటికే కేంపస్‌లో తీవ్రసంచలనాన్ని కల్గించింది. నేనూ అంతకు ముందే విన్నాను.

యింతలో వైస్ ఛాన్సలర్ బంగాళాకొచ్చినట్లు కబురొచ్చింది. విద్యార్థినులంతా వనజ నాయకత్వంలో కదిలేరు. వాళ్ల కల్లంత దూరంలో బాడీగార్డ్స్‌లాగా విద్యార్థులు కొందరు నడిచేరు. చిత్రం చూడటానికెళ్తున్న కొందరు లెక్చరర్లతోపాటు నేనూ వెళ్లేను.

వైస్ ఛాన్సలర్‌తో వనజ స్త్రీ జాతి తరపున, వారికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలంటూ తీవ్రంగా వాదించింది. చివరకి వైస్ ఛాన్సలర్ విద్యార్థినుల కోరికల్ని తీరుస్తానని హామీ యిచ్చారు. వైస్ ఛాన్సలర్ నుంచేకాదు విద్యార్థి విద్యార్థినుల నుంచి కూడా వనజ అభినందనల నందుకొంది.

మరుసటి రోజు మధ్యాహ్నం తిండికి వెళ్తున్నా. 'మాస్టారూ' అన్న పిలుపు. కొందరు యువకుల్ని వెంటేసుకొని వనజ!

'నన్ను చూడటానికి పెళ్లి చూపులకొచ్చారని చెప్పేనే ఆ లెక్చరర్‌గారు' నన్ను వాళ్లకి పరిచయం చేసిన విధానం అది.


ఆ విద్యార్థులు అసూయపడ్తారనుకొన్నా. వనజను అసహ్యించుకొని అల్లరిపెడ్తారనుకున్నా.

కాని ఆ విద్యార్థులు యీ వార్త విన్నాకే నన్ను మరింత గౌరవంగా చూచారు. మా యిద్దరికీ పెళ్లి కావాలన్న వాంఛను వెలిబుచ్చారు.

ఆ తర్వాత కన్పించినప్పుడల్లా పక్కనున్న విద్యార్థులకు విద్యార్థినులకు అందరికీ అలాగే పరిచయం చేసింది.

'పబ్లిక్ ప్లేసులో వొంటరిగా వో అయిదు నిముషాలు యింటర్వ్యూ యిప్పించగలరా మాస్టారూ?' అందరి ఎదుటే అందోరోజు.

'అయిదు నిముషాలు కాదు. ఆరు గంటలైనా డిమేండుచేసే అధికారం మీకుంది మిస్ వనజా' అన్నాడో కుర్రాడు.




'మా వనజ చాలా గట్టిదండోయ్. ఆమె యిన్‌టర్వ్యూలో మీరు నెగ్గాలి' అందో అమ్మాయి.

నేనేం మాట్లాడను? వనజ ప్రవర్తన, పద్ధతులు నాకు చిత్రంగానే వున్నాయి. ఎటూ నిర్ణయించుకోలేక పోతున్నా.

'ఆలోచించుకోండి సార్. కాని నేనంటే యిష్టంవుంటే మాత్రం ...' రావల్సిన టైము ప్రదేశం చెప్పి వెళ్లిపోయింది.

వెళ్లటమా? మానటమా?

ఆమె శీలం మచ్చలేనిది కావచ్చు. ఆమె బాహ్య ప్రవర్తన తనని తాను రక్షించుకోటానికి తొడుక్కొన్న కవచం కావచ్చు. ఏమైనా ఆమె చొరవ,ధైర్యసాహసాలుగల స్త్రీ.


మా పెళ్లి మా యిద్దరిమధ్య భావసమైక్యతకు దారి తీస్తుందా? జీవితం మల్లెల పందిరి అవుతుందా?

* * *

వనజ :

సస్యశ్యామలమైన దేశాన్ని బీడుగా మారు

# ధర్మ పథం



ఉలుసు వేంకట రమణయ్య

## భరతుని భ్రాతృభక్తి

రామాయణంలో శ్రీరాముడు పితృవాక్య పరిపాలనకు, సీతాదేవి పాతివ్రత్యానికీ, లక్ష్మణుడు భ్రాతృభక్తికీ ఆదర్శ వ్యక్తులైనట్లు ప్రసిద్ధి ఉన్నది. హనుమంతుని భక్తినిగురించి వేరే చెప్పనక్కరయే లేదు.

బాగుగా ఆలోచించి చూస్తే భరతుని భ్రాతృభక్తి సాటిలేనిదని చెప్పవలసి ఉన్నది. దశరథుడు శ్రీరాముని పట్టాభిషేకం నిర్ణయించి, తగిన ఏర్పాట్లు చేస్తూ ఉన్న సమయంలో భరత శత్రుఘ్నులు అయోధ్యలో లేరు. భరతుడా సమయంలో అయోధ్యలో ఉంటే రాముని వనవాసానికి ఎంతమాత్రమూ అంగీకరించి ఉండడు. అయోధ్యకు వచ్చి జరిగినదంతా తెలుసుకుని తన తల్లి దురాలోచనకు ఆమెను ఎంతో నిందించాడు. శ్రీరాముడు చిత్రకూటంవద్ద ఉన్నట్లు తెసి, అతనిని ప్రార్థించి, తిరిగి అయోధ్యకు రప్పించుటకు విశ్వ పయత్నం చేశాడు. ఆ ప్రయత్నాలు విఫలాలు కాగా, చివరకు అతని పాదుకల నిమ్మని ప్రార్థించి, వానినే సింహాసనంపై ఉంచి, రాముని పేరుతో రాజ్యాన్ని పాలించడానికి సమ్మతించాడు.

శ్రీరాముడులేని అయోధ్యను ప్రవేశించుటకు భరతునికి మనస్కరించలేదు. అందువల్ల అయోధ్య ప్రక్కను ఉన్న నంది గ్రామంలో ఉండే ప్రజాపరిపాలన చేయసాగాడు.

లక్ష్మణుడు తొందరపాటు మనిషి, భరతుడు సపరివారంగా చిత్రకూటానికి వస్తున్నప్పుడు దూరంగానే చూచి రాముని పైకి అతడు యుద్ధానికి వస్తున్నాడని లక్ష్మణుడు భ్రాంతిపడి, భరతునిపై కోపం వెల్లడించాడు. కాని, రాము డతనిని శాంతపరిచాడు. భరతుని స్వభావం సమగ్రంగా తెలుసుకున్న పిదప తన తొందరపాటునకు లక్ష్మణుడు పశ్చాత్తాపపడ్డాడు. అతనిని మెచ్చుకున్నాడు కూడా.

భరతుడు నంది గ్రామంలో ఉన్నప్పుడు అతని పత్ని మాండవి అతనితో ఉన్నట్లు లేదు. అతడు ఒంటరిగానే బ్రహ్మచర్య వ్రతాన్ని నడుపుతూ-అర్థ కామాలకు దూరంగా ఉండేవాడు. రామునివలెనే మునివృత్తి నవలంబించి, నేలపైనే పరుండి కాలం గడిపినాడు. శ్రీరాముడు తిరిగి ఎప్పుడు వచ్చి రాజ్యం స్వీకరిస్తాడా? అని రోజులు లెక్కపెడుతూ ఉండేవాడు.

శ్రీరాముడు అడవిలో ఉన్నా, అతనివెంట సీత ఉండడంవల్ల నిర్విచారంగా ఉండేవాడు. లక్ష్మణునికి శ్రీరాముని సేవయే పరమలక్ష్యం కావడంవల్ల వనవాస సమయంలో అతనికీ తృప్తి ఉండేది.

ఇక రాజ్యాన్ని పాలిస్తున్నా అసంతృప్తితో జీవితాన్ని బరువుగా గడుపుతున్నవాడు భరతుడే!

రావణ వధానంతరం సీతా లక్ష్మణులతో కూడా వచ్చిన శ్రీరామునికి అతని రాజ్యం అప్పగించిన తర్వాతనే అతనికి తృప్తి కలిగింది. మనస్సునకు ప్రశాంతి ఏర్పడింది.

భరతుని ధర్మపరాయణత, భ్రాతృభక్తి సాటిలేనివని స్పష్టమవుతూ ఉన్నది.

---

## స్పాట్ వేల్యుయేషన్

స్తున్న బ్లేక్‌మార్కెటీర్లలా అందంగా ప్రకాశిస్తున్న సూర బింబాన్ని నల్లటి మబ్బులు నమిలి మింగేశాయి. కట్నాల కబంధ హస్తాల్లో నలిగిపోతూ ఆక్రోశిస్తున్న ఆడపిల్లల్లా, వాళ్ల తలిదండ్రుల్లా, సముద్రం ఘోషిస్తోంది.

అనుకొన్న సమయానికి అరగంట ముందొచ్చాన్నేను. అరగంట దాటినా మధుమూర్తి యింకా రాలేదు. అసలొస్తాడా? నా కోరిక తీరుస్తాడా?

ఇంతవరకు నే నెవరినీ ఏ విషయంలోనూ అర్థించలేదు. యివాళ కూడా ఆయన ప్రేమను అర్థించాను. పెళ్లికి అంగీకరిస్తే మాత్రం వో కోరిక కోరక తప్పదు. నాకోసం కాదు—నా తలిదండ్రుల కోసం.

నాన్న మానసిక వ్యాధికి యందు నా పెళ్లి. అంతకన్నా ఆయనేం ఆశించాడు నా నుంచి. 'కాని వాళ్ల నాస్థితిలో వదిలేసి నా సుఖాన్ని తుక్కోంటూ ఎలా ఎగిరిపోను?'

పెళ్లి చేసుకొన్నాక వాళ్లను అదుకొనే స్వేచ్ఛ నాకుండాలి. యీ కోరికను—నిబంధనను — అంగీకరించలేని పురుషుడిని నేను ప్రేమించలేను. పెళ్లాడలేను.

అదనపు పన్నుల్లా వాన చిలుకులు టపా టపా నెత్తిన పడ్డాయి. ఆలోచన నుంచి బయటికొచ్చి అటూ యిటూ చూచాను.

అప్పటికే బీచ్ అంతా ఖాళీ అయింది. నే నొక్కతెనే వున్నాను. ఆకాశం మొహం మీద తారు పెయింట్ చేశారెవరో.

'బ్రహ్మాండమైన వర్షం వచ్చేలాగుంది' అనుకొంటుండగానే చురకత్తి వేటుల్లాగా చినుకులు శరీరాన్నంతా తాకేయి.

రిస్ట్‌వాచ్ చూచాను. ఏడుగంటలు!

ఆయన రాలేదు. రాడేమో కూడా? అంటే అర్థం? ... జీవితంలో మొదటిసారి విరాశ నన్నావహించింది.

తడిసిపోతూనే త్వర త్వరగా నడిచాను. యిక అతని కోసం ఎదురు చూడటం వృథా శ్రమా అని అనిపిస్తున్నా కాళ్లెందుకో సందేహిస్తున్నాయి.

ఉన్నట్లుండి ఆ ప్రాంతంలో లైట్లన్నీ ఆరిపోయాయి. తామస ప్రవృత్తి లాంటి చీకటి! జీవితంలో మొదటిసారి భయం నన్నావహించింది. యింతలోనే లైట్‌హౌస్ నుంచి ప్రసరించే కాంతి నామీద తళుక్కున పడి పరుగెత్తి పోయింది. నాలోని ఆశకూడా ఆ కాంతి కిరణంలాగే అటూ యిటూ నిర్విరామంగా తిరుగుతోంది.

అడుగు ముందుకు వెయ్యాలని శరీరం తొందర పడ్తోంది. కాని మనసులో నిరాశ—భయం...కాళ్ళు సత్యాగ్రహం చేశాయి.

తల దాచుకోటానికి అల్లంత దూరంలో

వో పూరిపాక మినహా మరేమీలేదు. ఆ పూరి పాక మెట్లెక్కేక కాని అది గవర్నమెంటు సారా దుకాణం అని తెల్సుకోలేకపోయాను. అడుగు ఆగింది.

'సందేహించకు చిలకా. వెల్‌కమ్. లోపలికిరా'

నలుగురూ నాలుగు విధాలుగా ఆహ్వానించారు.

భయం. తప్పు చేసేనే అన్న బాధ!

నలుగురూ యువకులే. చదువుకొన్నవారిలాగే కన్పిస్తున్నారు. యూనివర్సిటీ విద్యార్థులు కొందరు సారా దుకాణాల కస్టమర్స్ అని విన్నాను. వెనక్కి తిరిగి వెళ్లబోయాను. మెరుపులా నలుగురూ నాలుగు వైపులా చేరేరు. తాగేసినట్లు గడగడా వాగేస్తున్నారు. నేను ధైర్యం తెచ్చుకొన్నా.

'ప్లీజ్. నేను . యూనివర్సిటీ స్టూడెంట్‌ను'

'అయితే యేం? మందు కొట్టటం మామూలేగా?'

'మళ్లీ మీ స్టూడెంట్స్ చూస్తే కష్టం లోపలికొచ్చెయ్'

యూనివర్సిటీ విద్యార్థులు కారని తేలిపోయింది.

'నేను మీ సిస్టర్‌లాంటి దాన్ని' అన్నానో లేదో పకపకా నవ్వేశారు. బడబడా వాగేస్తున్నారు. మాట్లాడి వాళ్లని రెచ్చకొట్టి రచ్చ చేసుకోటం వృథా.

తెగించి ముందుకడుగువేశా. వాళ్లల్లో వొకడు చెయ్యి పట్టుకున్నాడు. చెంప పగిలింది. అంతే. నలుగురూ పులుల్లా విజృంభించారు.

వర్షం ఉధృత మయింది. అవతల ఏమున్నదీ కన్పించనంతటి దట్టంగా వుంది వర్షపు ధార.

భయంకర వాతావరణం. భీకరమైన వ్యక్తులమధ్య నేను!

నేను నలుగుర్నీ ఎదిరించలేను. నాకున్న ఆయుధం అరుపు. నా అరుపులన్నీ వానలో కల్సిపోతున్నాయి. కన్నీళ్లుగా మారిపోతున్నాయి. ధైర్యం నీళ్లలా కారిపోసాగింది.

సరిగ్గా ఆ సమయంలో సినిమల్లో హీరోలా వచ్చాడు మధుమూర్తి. క్షణం ఆలస్యం చేయకుండా వాళ్ల మీద కలేబడ్డాడు. అప్పటి అతని రూపం నాకు కొత్త.

సినిమాలోలా స్టంటు జరగలేదు. నాకు సహాయంగా నావాళ్లు ఎవరో వచ్చారన్న ఆలోచనే వాళ్లను పిరికి వాళ్లను చేసినట్లుంది. కాళ్లకి బుద్ధి చెప్పేరు.

అతను నావైపు చూచాడు. అపుడే లైట్ హౌస్ నుంచి వచ్చే కాంతి మా యిద్దరిమీదా ప్రసరించింది.

'క్షమించండి' అని తలవంచుకోక తప్పలేదు.

మధుమూర్తి

''క్షమించ'మని అడగాల్సింది- ఆరు గంటల కొస్తానని ఏడున్నరకొచ్చిన నేను.

కారణాలు ఏకరువు పెట్టడం నాకిష్టం లేదుకాని ఆలస్యంగా వచ్చినందుకు మీరే నన్ను క్షమించాలి'

మాట్లాడకుండా ఆమె నా వెనుక నడిచింది. రోడ్డెక్కాక ఎక్కడికెళ్లాలన్న ప్రశ్న?

'మీకభ్యంతరం లేకపోతే హాస్టలుకి రండి ప్లీజ్'

'హాసలుకా?'

'మా వార్డెన్‌కి నామీద ఆమాత్రం నమ్మకం వుంది. నేనెలాంటిదాన్నో తెల్సు. పైగా మీరు నాకిప్పుడు కాబోయే భర్త—

'కానీ వనజా నీ అంత ధైర్యం, చొరవా నాకులేవు. యీ పిరికివాడిని పెళ్లి చేసుకొని...'

'క్షమించండి. మీరు పిరికివారు కాదని యిప్పుడే నిరూపించుకొన్నారు. నా ధైర్యం ఎల్లవేళలా పనికిరాదని తేలిపోయింది. మీరే సమయానికి రాకపోతే యిన్నేళ్లుగా జాగ్రత్తగా కాపాడుకొంటూ వచ్చిన నా జీవితం. శీలం...' ఊహామాత్రమైన ఆబాధే ఆమెను కదిలించివేసింది. ఏడవసాగింది.

ఆమెనలా నిస్సహాయస్థితిలో చూస్తుంటే ఆమెపట్ల బలవంతంగా పెంచుకుంటున్న అసహ్యం వర్షపుధారల్లో కల్సిపోయింది. ప్రేమ పెల్లుబికింది.

'వనజా' ఆమెదగ్గరికెళ్లబోయాను.

'ప్లీజ్' ఆమె దూరంగా జరిగింది. 'కల్సి నడవటం స్నేహం. కల్సి ఏకమై నడవటానికి పెళ్లి అన్న బంధం కావద్దూ? మరో రెండు నెలలు ఆగండి మరి'

* * *

వనజ:

రెండు నెలలాగమన్నాను కాని ఆయన్ని మూడు నెలలు యిబ్బంది పెట్టేను.

పెళ్లయ్యాక ఆయన్ని ఏకాంతంలో కల్సినప్పుడు నేనడిగిన మొదటి ప్రశ్న 'స్త్రీ స్వాతంత్ర్యాన్ని గురించి మీ అభిప్రాయం ఏమిటి?'

'ముందు స్వాతంత్ర్యానికి మీ నిర్వచనం చెప్పండి దేవిగారూ?'

చిన్న ప్రశ్నకు పెద్ద సమాధానం!

'మన పెళ్లికి వో కండిషన్ పెడ్దామనుకొన్నా. యిప్పుడో వరాన్ని...'

'వరాలివ్వటానికి నేను సినిమాల్లో దేముడిని కాను దేవీ.'

'నన్ను కూడా వుద్యోగం చేయనివ్వాలి. ఆ సంపాదించిన డబ్బు మా అమ్మా నాన్నలకి...'

ఆయన పకపకా నవ్వేడు. ఆ తర్వాత కాసేపు సీరియస్‌గా మౌనం వహించాడు.

'సారీ వనజా. నా స్పాట్ వేల్యుయేషన్ ఫెయిలయింది. విప్లవ భావాలుగల స్త్రీ వనుకొని అనవసరంగా నీ కెక్కువ మార్కులు వేశాను మునుపు. యిప్పుడు నీ 'వరం' విన్నాక నీకు ఫెయిల్ మార్కులు వేస్తున్నా.'

నాకు గర్వం పొడుచుకొచ్చింది. ఆయన స్పాట్ వేల్యుయేషన్ తప్పని నాకు తెల్సు. కాని ఆయన్ని గురించిన నా వేల్యుయేషన్ సెంట్ పర్సెంట్ కరెక్ట్. అందుకే జీవిత పరీక్షలో డిస్టింక్షన్ వచ్చింది నాకు.

ఆనందంతో 'మధూ' అంటూ ఆయన్ని దగ్గరికి తీసుకోవాలనిపించింది!

